

## వేదోచ్చారణల మధ్య వైభవంగా అయుత చండీయాగం




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 27 డిసెంబర్ 2025 | పేజీలు : 10





# సంగారెడ్డి జిల్లాపై ప్రకృతి పగబట్టిందా..?

**ఎందుకీ అసాధారణ వాతావరణ మార్పులు..?**

**సముద్ర మట్టానికి ఇది సుమారు 500-600 మీటర్ల ఎత్తులో ఉండటం**

**సంగారెడ్డిలోని కోహిర్, న్యాల్‌కల్, జహీరాబాద్ వంటి ప్రాంతాలు దట్టమైన ఎర్ర నేలలు, అటవీ విస్తీర్ణాన్ని కలిగి ఉండటం**

**మంజీరా, సింగూరు వంటి భారీ జలాశయాల వల్ల గాలిలో తేమ శాతం పెరిగి దట్టమైన పొగమంచు**

**ఈ ఏడాది వర్షాకాలంలో కుండపోత వర్షాలతో అతలాకుతలమైన జిల్లా.. ఇప్పుడు చలికాలం ప్రారంభం నుంచే గజగజలాడిపోతోంది. రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు ఈ జిల్లాలోనే నమోదవుతున్నాయి. రికార్డు స్థాయిలో 4, 5 డిగ్రీల సెల్సియస్ ఉషో?గ్రతలు రికార్డవుతున్నాయి. ఒకే జిల్లాలో ఇలా రెండు భిన్నమైన విపరీత వాతావరణ పరిస్థితులు తలెత్తడానికి బలమైన కారణాలు ఉన్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.**

సంగారెడ్డి జిల్లా భౌగోళికంగా దక్కన్ పీఠభూమిలో ఎత్తైన ప్రాంతంలో ఉంది. సముద్ర మట్టానికి ఇది సుమారు 500-600 మీటర్ల ఎత్తులో ఉండటం వల్ల ఇక్కడ వాతావరణం ఎప్పుడూ కాస్త భిన్నంగా ఉంటుందని చెబుతున్నారు. ఈ ఎత్తు కారణంగానే వర్షాకాలంలో మేఘాలు ఈ ప్రాంతాన్ని తాకినప్పుడు భారీ వర్షాలు కురుస్తాయి. ఈ ఏడాది బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాలు నేరుగా జిల్లా మీదుగా ప్రయాణించడం, జిల్లాలోని వాగులు, వంకలు పొంగిపొర్లడంతో జనజీవనం స్తంభించిపోయింది. చాలా గ్రామాల్లో ఇండ్లు నీట మునిగాయి. రహదారులు పూర్తిగా కొట్టుకుపోయాయి.

ఇక చలికాలం విషయానికి వస్తే.. సంగారెడ్డిలోని కోహిర్, న్యాల్‌కల్, జహీరాబాద్ వంటి ప్రాంతాలు దట్టమైన ఎర్ర నేలలు, అటవీ విస్తీర్ణాన్ని కలిగి ఉన్నాయి. ఇక్కడ మట్టి త్వరగా వేడిని కోల్పోయే గుణాన్ని కలిగి ఉంటుంది. శీతాకాలంలో ఆకాశం నిర్మలంగా ఉన్నప్పుడు.. రాత్రి వేళల్లో భూమిలోని వేడి అంతా పైకి ఆవిరై వెళ్ళిపోతుంది. దీనివల్ల తెల్లవారుజామున ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు (5 నుంచి 7 డిగ్రీలు) పడిపోతున్నాయి. జిల్లాలో ఉన్న మంజీరా, సింగూరు వంటి భారీ జలాశయాల వల్ల గాలిలో తేమ శాతం పెరిగి, దట్టమైన పొగమంచుకు దారితీస్తోంది. ఇది చలి తీవ్రతను మరింత రెట్టింపు చేస్తోందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు.

మరోవైపు ఉత్తర భారతదేశం నుంచి వచ్చే శీతల గాలులు తెలంగాణలోకి ప్రవేశించేటప్పుడు మొదట తాకే జిల్లాల్లో సంగారెడ్డి ఒకటి. చుట్టుపక్కల విస్తారంగా ఉన్న చెట్లు, పచ్చదనం పగటిపూట కూడా సూర్యరశ్మి నేరుగా భూమిని తాకకుండా అడ్డుకోవడంతో పగటి ఉష్ణోగ్రతలు కూడా తక్కువగానే ఉంటున్నాయి. ఇలా వర్షాకాలంలో జల దిగ్బంధనం, చలికాలంలో మంచు విలయం సంగారెడ్డి వాసులను అల్లాడిస్తున్నాయి. ఈ వాతావరణ మార్పులు భవిష్యత్తులో మరిన్ని సవాళ్లను విసిరే అవకాశం ఉందని వాతావరణశాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. జిల్లా యంత్రాంగం దీనిపై దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

# గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి..

## -ప్రారంభానికి సిద్ధంగా రాజగోపురాలు..

## -సాలహారం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయం పరిధిలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు,శుక్రవారం సాయంత్రం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివ ృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు సాలహారం పనులు మందకొడిగా కొనసాగడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ అంశంపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివ ృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ సందరరేగా పటాన్ చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ గుడి అభివ ృద్ధి కోసం ఒక లక్ష 50 వేల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేతులు మీదుగా ఆలయ అధికారులకు అందించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు రాజు, ఉపేందర్, వెంకన్న, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, ఆలయ కమిటీ డైరెక్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు నిత్యవసర వస్తువులు అందజేత. ఎన్‌టిటీ డైరెక్టర్ తిప్ప రాజు ప్రసాద్

**కల్హే ర్ 26 డిసెంబర్ ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని స్వఛరేద సంస్థ ధోని, లావణ్య అనాథ పిల్లలకు ఎన్‌టిటి డాటా సాఫ్ట్‌వేర్ సంస్థ డైరెక్టర్ తిప్ప రాజు ప్రసాద్ సౌజన్యంతో నిత్యవసర వస్తువులు శుక్రవారం అందజేసినట్లు చంద్రశేఖర్ ఆచార్య తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..అనాథ పిల్లల సంక్షేమం కోసం ముందుకొచ్చి సహకరించిన తిప్ప రాజు ప్రసాద్ సేవాభావం అభినందనీయమని పేర్కొన్నారు. అవసరంలో ఉన్న కుటుంబానికి సహాయం చేయడం ద్వారా మానవత్వానికి అద్దం పట్టారని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు.



# సమాజాభివృద్ధి కోసం కృషి చేస్తున్న రిపోర్టర్లకు అండగా ఉంటా

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ప్రజా జ్యోతి రిపోర్టర్ రాములు ను పరామర్శించిన సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ బృందం

**నారాయణఖేడ్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రజా జ్యోతి రిపోర్టర్ ఆర్ సి ఇన్చార్జి దండు రాములు వ ృత్తిలో భాగంగా మూడో విడత సర్పంచ్ అభ్యర్థుల ఫలితాలను ప్రజల ద ృష్టికి తేవడం కోసం మనూర్ మండలం తోర్నాల్ గ్రామం నుండి నారాయణఖేడ్ కు బైక్ పై వెళ్తుండగా ప్రజా జ్యోతి రిపోర్టర్ దండు రాములు ముగ్ట పూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో రిపోర్టర్ డి రాములు గాయపడ్డ విషయాన్ని తెలుసుకున్న తో ర్నాల్ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్, ఉప సర్పంచ్ అంబోజి, నర్సింలు, కాలిద్, కె నర్సింలు బ ృందం డి రాములును శు క్రవారం పరామర్శించి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసనిచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్ మాట్లాడుతూ.....సమాజాభివ ృద్ధి కోసం , ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకువెళ్లడంలో రిపోర్టర్ల క ృషి, నిస్వార్థ త్యాగం మహోన్నతమైనదని కష్ట సమయాల్లో రిపోర్టర్లకు నేనెప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. నారాయణఖేడ్ లోని డి రాములు ఇంటికి



వెళ్లి రోడ్డు ప్రమాదం ఎలా జరిగిందని, ప్రమాదంపై ఆందోళన చెందవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు ప్రభుత్వ ద ృష్టికి తెచ్చి పరిష్కారానికి క ృషి చేస్తున్న మీ సేవలు మర్చిపోలేనివని తెలిపారు.



## 2,20,000/- రూపాయల ఎల్ ఓసి ని అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్, డిసెంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్ )**
ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జహీరాబాద్ నియోజకవర్గ ఝరసంఘం మండలం జీర్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మరి భాగ్య భర్త మహేందర్ కి అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి కింద 2,20,000/-(మూడు లక్షల రూపాయల) ఎల్ ఓ సి మంజూరు చేయించి లబ్ధిదారురాలుకు అంద జేసిన జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావ్. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతన్నకు కరెంటు కష్టాలు

**రాయికోడ్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)** మండలంలోని రైతులు అర్ధరాత్రి వేళ కరెంటు కోతలతో బావులు, బోరుల వద్దకు వెళ్లి మోటార్లు వేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్తు సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద ఆవేదన వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారికి వినతిపత్రం అందజేశారు. పగలు,రాత్రివేళ విద్యుత్ సరఫరా లో పలుమార్లు కట్ చేస్తున్నారని, పొలాలలో పడి గాపులు పడాల్సి వస్తున్నదని చెప్తున్నారు. విద్యుత్తు కోతలు, లో వోల్టేజ్ లేకుండా నిరంతరం సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు రైతులు విన్నవించారు.





# ప్రజల ఆరోగ్య దృశ్య వుడ్ వాక్, ఫుట్‌పాత్ సౌకర్యం ఏర్పరచాలి

## బీమ్ ఆర్మీ అధ్యక్షులు తుకారం

**నారాయణఖేడ్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో ప్రజల ఆరోగ్య ద ృశ్య వుడ్ వాక్, ఫుట్‌పాత్ సౌకర్యం ఏర్పరచాలని బీమ్ ఆర్మీ అధ్యక్షులు తుకారం తెలిపారు. ప్రజల భద్రత, ఆరోగ్యం తీవ్రంగా ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.
వుడ్ వాక్ / ఫుట్‌పాత్ సదుపాయాలు లేకపోవడంతో ఉదయం పూట వాకింగ్ చేయాలన్నా ప్రజలు రోడ్లపైనే నడవాల్సి వస్తోందని, దీని వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా వ ృద్ధులు, మహిళలు, పిల్లలు ఇబ్బందుల్లో ఉన్నారని పేర్కొన్నారు.
నారాయణఖేడ్ పట్టణంలో దుమ్ము విపరీతంగా ఉండటంతో ప్రజలు శ్వాసకోశ సమస్యలు, కంటి మంటలు, ఆరోగ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్లపై నీరు చల్లడం, దుమ్ము నియంత్రణ



చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.
ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి
వాకింగ్ ట్రాక్‌లు / ఫుట్‌పాత్‌ల ఏర్పాటు
రోడ్డు భద్రత చర్యలు
దుమ్ము నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని భీమ్ ఆర్మీ అధ్యక్షులు అనుముల తుకారం డిమాండ్ చేశారు.
ప్రజల ప్రాణాలే ప్రథమం ు అభివ ృద్ధి పేరుతో నిర్లక్ష్యం సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ టీం సభ్యులు పాల్గొన్నారు.

# కేవైసీ (నో యువర్ కస్టమర్) అప్‌డేట్ పేరుతో జరిగే సైబర్ మోసాలు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## . సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ రవి గౌడ్ .

కల్హే ర్. 26. డిసెంబర్ ప్రజా జ్యోతి .
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్ మాట్లాడుతూ సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు ఈ మధ్యకాలంలో మోసాలు చాలా పెరిగాయి. సైబర్ నేరగాళ్లు ప్రజలను ఎలా మోసం చేస్తారు మరియు మీరు మీ డబ్బును కాపాడుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కింద వివరంగా తెలుపబడింది
మోసగాళ్లు ఉపయోగించే పద్ధతులు (మెథడ్స్ యూస్డ్ బై ఫ్రాడ్స్టర్స్)
(1) ఫేక్ కాల్స్ మరియు సమ్స్ లు: బ్యాంకు, టెలికాం కంపెనీ (ఎయిర్టెల్, జియో వంటివి) లేదా ఇతర ఆర్థిక సంస్థల నుండి కాల్ చేస్తున్నామని లేదా మెసేజ్ పంపామని నమ్మబలికి, మీ కేవైసీ గడువు ముగిసిందని, వెంటనే అప్డేట్ చేయకపోతే మీ ఖాతా బ్లాక్ అవుతుందని భయపెడతారు.
(2) నకిలీ లింకులు (ఫిషింగ్ లింక్స్): మీ కేవైసీ అప్‌డేట్ కోసం మెసేజ్ లేదా ఈమెయిల్‌లో ఒక లింక్ పంపి, దానిపై క్లిక్ చేయమని కోరతారు. ఆ లింక్ ద్వారా మీరు నకిలీ వెబ్‌సైట్‌కి లేదా హానికరమైన యాప్‌కి దారి మళ్ళించబడతారు.




(3) వ్యక్తిగత వివరాల సేకరణ: కాల్‌లో లేదా నకిలీ పోర్టల్‌లో మీ వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, డెబిట్/క్రెడిట్ కార్డ్ నంబర్‌లు, పిన్ మరియు ఓటీపీ (వన్ టైం పాస్వర్డ్) వంటి సున్నితమైన సమాచారాన్ని సేకరిస్తారు.
(4) ఓటీపీ లేకుండా మోసం: కొన్ని అధునాతన మోసాలలో, మీ వివరాలు పొందిన తర్వాత, ఓటీపీ కూడా లేకుండానే మీ ఖాతా నుండి డబ్బును విత్‌డ్రా చేస్తారు.
లిమిమ్మల్ని మీరు ఎలా కాపాడుకోవాలి
మీ ఆర్థిక భద్రతకు ఈ జాగ్రత్తలు పాటించడం అత్యవసరం:
**(1)ఓటీపీ/పిన్ ఎప్పుడూ షేర్ చేయవద్దు:** కస్టమర్ల నుండి డబ్బును స్వీకరించడానికి బ్యాంకులు ఎప్పుడూ పిన్ లేదా ఓటీపీ అడగవు. అలాంటి అభ్యర్థన వస్తే అది మోసమని గుర్తించండి.
**(2)తెలియని లింక్‌లపై క్లిక్ చేయవద్దు:** గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చిన ఆఫర్లు లేదా కేవైసీ అప్‌డేట్ లింక్‌లపై ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు.
**(3)అధికారిక వెబ్‌సైట్‌ని సంప్రదించండి:** మీకు ఏమైనా సందేహాలు ఉంటే, మీ బ్యాంక్/సంస్థ యొక్క అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి, అందులో ఉన్న కస్టమర్ కేర్ నంబర్‌కు మాత్రమే కాల్ చేసి వివరాలు నిర్ధారించుకోండి.
**(4)వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దు:** ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఫోన్ ద్వారా ఎవరితోనూ పంచుకోవద్దు.
**(5) బ్యాంకు యాప్స్ మరియు లాగిన్‌లలో జాగ్రత్త:** ఆన్‌లైన్ బ్యాంకింగ్ కోసం బలమైన పాస్‌వర్డ్‌లు మరియు టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ (రెండు-దశల ధ ృవీకరణ) ఉపయోగించండి.

**ఫిర్యాదు ఎలా చేయాలి (హౌ రిపోర్ట్ ఫ్రాడ్)**

మీరు మోసపోయినట్లు అనుమానం వస్తే వెంటనే బ్యాంకుకు మరియు పోలీసులకు ఫిర్యాదు చేయండి.
జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్: మీరు 1930 నంబర్‌కు కాల్ చేయవచ్చు లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు చేయవచ్చు.
మీ బ్యాంక్: ప్రతి బ్యాంకులో సైబర్ క్రైమ్ రెస్పాన్స్ డెస్క్ ఉంటుంది, వారిని నేరుగా సంప్రదించండి.

# వేదోచ్చారణల మధ్య వైభవంగా అయుత చండీయాగం

## -చండీ యాగంలో పాల్గొన్న హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

### -శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఉపాసకులు, శ్రీ లలితా సేవా సమితి వ్యవస్థాపకులు, ఆలయ నిర్మాత బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ






**తూప్రాన్ ప్రజాజ్యోతి డిసెంబర్ 26**
తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఉన్న శ్రీ లలితా పరమేశ్వరీ దేవీ ఆలయంలో దేవీ ఉపాసకులు, శ్రీ లలితా సేవా సమితి వ్యవస్థాపకులు మరియు ఆలయ నిర్మాత బ్రహ్మశ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయుత చండీయాగం ఐదో రోజు కార్యక్రమాలు భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగాయి.

ఈ సందరరేగా ఉదయం అరుణ పారాయణంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం అమ్మవారి మహాపూజ, ఆవాహిత స్థాపిత దేవతా పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ గణపతి, రుద్ర, చండీ హవనాలు, మూల మంత్ర హవనం ఘనంగా నిర్వహించి, మహా పూరా?హుతితో యాగ కార్యక్రమాలు ముగిశాయి.

అనంతరం అవబ ృథ స్నానం, మహాదాశీర్వచనం, ఎళీళీత్విక్ సన్మానం నిర్వహించారు. ఈ సందరరేగా శ్రీ లలితా సేవా సమితి%--%తూప్రాన్ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ ఆకెళ్ల జయక ృష? శర్మ సిద్ధాంతి గారికి “సిద్ధాంత రత్నాకర” బిరుదును ప్రదానం చేశారు.

తదుపరి బ్రహ్మశ్రీ రవీంద్ర శర్మ గారి శిష్యులు ఆయనకు పల్లకీ సేవ, పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ సందరరేగా తెలంగాణ మాసపత్రిక పూర్వ సంపాదకులు బ్రహ్మశ్రీ అష్టకాల రామ్మోహన్ శర్మ గారు రవీంద్ర శర్మ గారికి “ఆర్షధర్మ ప్రభాసక” బిరుదును ప్రదానం చేశారు.సాంస్క ృతిక కార్యక్రమాల్లో భాగంగా సూర్య ప్రకాష్ రావు గారిచే నీరాజన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నైమిశారణ్యం క్షేత్ర ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ భాస్కర శాస్త్రి గారు, గాణగాపురం క్షేత్ర ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ ప్రసన్న భట్ గారు పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనాలు అందించారు. ఈ మహాయాగానికి ముఖ్య అతిథిగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, అయుత చండీయాగం వంటి మహాయాగాలు సమాజంలో శాంతి, సౌభాగ్యం, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించాను అన్నారు. మహిళలే కుటుంబానికి, సమాజానికి పునాది అని పేర్కొన్నారు. ఆడపడుచులను గౌరవించడం ద్వారా మాత్రమే సమాజంలో సమతా భావం, శాంతి, సౌభాగ్యం పెంపొందుతాయని అన్నారు. భారతీయ సంస్కృతిలో నారీశక్తికి ప్రత్యేక స్థానం ఉందని, మహిళలను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.మహిళల గౌరవం, భద్రత, సాధికారతకు అందరూ క ృషి చేయాలని పిలుపునిచ్చారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, సమ ృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు.

అదే విధంగా ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల శ్రేయస్సు, ప్రాంతంలో శాంతిభద్రతలు, ప్రజల సుఖసంతోషాల కోసం అమ్మవారి ఆశీస్సులు కోరారు.



యాగాంతంలో నిర్వహించిన పూరా?హుతి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకోగా, వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఐదు రోజులపాటు నిర్వహించిన అయుత చండీయాగం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడంలో పోలీసుల సహకారం కీలకంగా నిలిచిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతలను పకడ్బందీగా నిర్వహించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ఆలయ నిర్వాహకులు సోమయాజుల రవీంద్ర శర్మ ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. భారీగా భక్తులు తరలివచ్చినప్పటికీ, క్రమశిక్షణతో కార్యక్రమం సాగేందుకు పోలీసులు అందించిన సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో
ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ , ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ ఛైర్మన్ వంటేరు ప్రతాప రెడ్డి, స్థానిక నాయకులు,ఎస్పై శివానందం, టీబీఎస్ఎస్ఎస్ ఛైర్మన్ జగన్మోహన్ శర్మ, అధ్యక్ష కార్యదర్శులు మోత్కూరు రామేశ్వర రావు, ప్రభాకర్ శర్మ , సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు